తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
శనివారం
9 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 281
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## మహిళా దినోత్సవ కానుక

### -సిలిండర్‌పై వంద తగ్గించిన మోడీ

- సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు.
- 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్
- ఎన్నికల జిమ్మిక్కు అంటూ విపక్షాల విసుర్లు

**తరంగాలు-న్యూఢిల్లీ,**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళలకు భారీ కానుక ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ..మహిళా దినోత్సవ కానుకగా ఎల్పిజి సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు.ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో రూ.100 తగ్గింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ఇచ్చారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ -మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లు మాట్లాడారు

### -బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



**తరంగాలు-హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ సీఎం హెూదా లో మాట్లాడినట్లు లేదు ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లు మాట్లాడారన్నారు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ. ఆమె మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఒక పక్క పెద్దన్న అంటూనే.. ఆ మరుసటి రోజే మోడీ కేడీ అంటున్నారు.. ఇది ఆయన కుసంస్కారానికి నిదర్శనమన్నారు. నిన్నటి సభలో రేవంత్ టీమ్ మాట్లాడింది చూస్తుంటే సంక్రాంతి గంగిరెద్దులు గుర్తొస్తున్నాయన్నారు. మాట్లాడితే మమ్మల్ని దించుతారంట అని మాట్లాడుతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. ఇవన్నీ ఎవరి సింపతి కోసమే మాట్లాడుతున్నారో చెప్పాలని, మీ పాలనా మీద మీకే -మిగతా 2 లో

## బీజేపీ మంత్రిని పట్టపగలు కాల్చిచంపిన దుండగులు



**తరంగాలు-జౌన్‌పూర్ :**

ఉత్తరప్రదేశ్‌లో పట్టపగలే దారుణం చోటుచేసుకుంది. జౌన్‌పూర్‌లోని సిక్రారా పోలీస్ స్టేషన్ పరిధిలోని బోధాపూర్ గ్రామంలో గురువారం బీజేపీ జిల్లా మంత్రి ప్రమోద్ కుమార్ యాదవ్‌ను దుండగులు కాల్చి చంపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.బోధాపూర్‌లో నివాసముంటున్న మంత్రి ప్రమోద్‌కుమార్ యాదవ్ రోజూ ఉదయం జిల్లా కేంద్రానికి పని నిమిత్తం వస్తుంటారని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (సిటీ) బ్రిజేష్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలోనే.. ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో స్కార్పియో కారులో వస్తుండగా, బోదాపూర్ గ్రామం నుంచి బయలుదేరి గ్రామ మలుపు వద్దకు చేరుకోగానే.. పెళ్లి కార్డు ఇస్తామంటూ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు ఆగంతకులు కారును ఆపారని తెలిపారు. మంత్రి కారు కిటికీ -మిగతా 2 లో


## నగరం శిఖలో డబుల్ డెక్కర్ కారిడార్



- రూ.1,580 కోట్ల వ్యయంతో కారిడార్
- తొలి డబుల్ డెక్కర్ కారిడార్‌కు నేడు నాంది ప్రస్థానం ప్రారంభం
- ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది
- ఈ ఎలివేటెడ్ కారిడార్ పై తర్వాత మెట్రో మార్గం నిర్మించనున్నారు
- నేడు నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన

**తరంగాలు-హైదరాబాద్,**

జంట నగరాలతో పాటు ఉత్తర తెలంగాణలోని ఐదు జిల్లాల ప్రజలు, వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. జాతీయ రహదారి 44పై దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న వాహనదారుల కష్టాలకు చరమగీతం పాడేందుకు రూ.1,580 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 5.320 కిలోమీటర్ల మేర కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కడ్లకోయ జంక్షన్ సమీపంలో శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పై తర్వాత మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ రకంగా నగరంలో తొలి డబుల్ డెక్కర్ కారిడార్‌కు నేడు నాంది ప్రస్థానం ప్రారంభం కానుంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి, నిర్మల్-ఆదిలాబాద్ మీదుగా సాగే ఎన్‌హెచ్-44పైన జంట నగరాల్లో విపరీతమైన వాహన రద్దీతో నగర ప్రజలు, ప్రయాణికులు నిత్యం పలు అవస్థలు పడుతున్నారు. ఈ మార్గంలో -మిగతా 2 లో



## ఉద్యోగాల పేరుతో రష్యా మోసం

-ఉక్రెయిన్‌తో యుద్ధానికి యువకుల తరలింపు
-అప్రమత్తం చేసిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,మార్చి8 : మంచి జీతం అనగానే ట్రావెల్ ఏజెంట్ మాటలు నమ్మి హైదరాబాద్‌కు చెందిన అస్ఫాన్.. రష్యాలో ఉద్యోగం కోసం వెళ్లాడు. తీరా అక్కడికి వెళ్లాక బలవంతంగా సైన్యం చేర్పించారు. ఆపై ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఆ యువకుడు ప్రాణం విడిచాడు. రష్యాలో ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మానవ అక్రమరవాణాను గుర్తించిన కేంద్రం.. తాజాగా కీలక ప్రకటన చేసింది. ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో భారతీయులు పలువురు చిక్కుకున్నట్లు విదేశీ -మిగతా 2 లో

## బీజేపీ అనేది పెద్ద కుటుంబం

- కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం
- కరీంనగర్ కు12 వేల కోట్ల ప్రాజెక్టులు తీసుకొచ్చా
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



**తరంగాలు-హైదరాబాద్,**

బీజేపీ అనేది పెద్ద కుటుంబం.. కుటుంబం అన్నప్పుడు చిన్న చిన్న సమస్యలు ఉంటాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పేర్కొన్నారు. తనకు కల్మషం ఉండదని, ఎవరి మీద కోపం ఉండదని.. ఎవరితో తనకు అభిప్రాయ భేదాలు లేవని ఆయన తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీ కోసం పని చేయక పోతే కన్నా తల్లికి ద్రోహం చేసినట్టేనన్నారు. తన వల్లనే పార్టీ ఉందని ఎప్పుడు చెప్పుకోలేదన్న ఆయన.. బండి సంజయ్ ఉన్న లేకున్నా పార్టీ ఉంటుందన్నారు. మా నాయకుల మీద కామెంట్ చేసే అంత సంస్కార హీనున్ని కాదన్నారు. పార్టీ కోసం పని చేసిన -మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదు గుడ్డి గుర్రం

### -ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు



**తరంగాలు-హైదరాబాద్,**

:రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదని.. గుడ్డి గుర్రమని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి మూన్నెళ్ళ ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయం, జీవో3ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో -మిగతా 2 లో



## భారత్-చైనా పశ్చిమ సరిహద్దులో సైన్యం మోహరింపు

- 10,000 మంది సైనికులను మోహరించిన కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి8 : చైనాతో వివాదాస్పద సరిహద్దును పటిష్టం చేసుకునేందుకు భారత్ సరికొత్త వ్యూహం రచించింది. భారత్-చైనా సరిహద్దులోని పశ్చిమ సరిహద్దులో 10,000 మంది సైనికులను సైన్యం మోహరించింది. అయితే దీనిపై ఆర్మీ అధికారులు అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఉత్తరాఖండనుంచి హిమాచల్ ప్రదేశ్ వరకు చైనా సరిహద్దుల్లో ఈ సైనికులను మోహరించారు. భారత్-చైనా సరిహద్దులోని ఈ ప్రాంతంలో ఇప్పటికే 9000 మంది -మిగతా 2 లో

# మహిళా దినోత్సవ కానుక

(మొదటి తరువాయి)

ఎత్తుగడేనని, ఇది మోదీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు. గత తొమ్మిదేండ్లు గా అధికారంలో ఉన్న కాషాయ పాలకులకు గతంలో ఇలా ఎందుకు ఆలోచించలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు ముంచుకొచ్చినప్పుడే వారికి గ్యాస్ ధరల భారం గుర్తుకువచ్చిందా అని నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430కే లభించేదని గుర్తుచేశారు. గత ఏడు నెలలుగా గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు. బీజేపీ తెలివైన పార్టీ అని వారు రూ. 395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోదీ దాన్ని రూ. 100 తగ్గించినట్టు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుట్ వ్యాఖ్యానించారు. తృణమూల్ నేత సాఘరికా ఘోష్ సైతం గ్యాస్ ధరల తగ్గింపు ప్రకటించిన సమయాన్ని తప్పుపట్టారు. గత కొన్ని నెలలుగా మహిళలు వంట గ్యాస్ భారాన్ని మోయలేకున్నారని, గ్లోబల్ మార్కెట్‌లో ధర తగ్గినా దేశీ మార్కెట్‌లో తగ్గించలేదని, ఇప్పుడు ఎన్నికల ముందు రూ. 100 తగ్గించారని ఆమె పేర్కొన్నారు. భారత్‌కు ప్రధాన మంత్రి అవసరమని, ఎన్నికల మంత్రి అవసరం లేదని ఆమె దుయ్యబట్టారు.

# బీజేపీ మంత్రిని పట్టపగలు కాల్చిచంపిన దుండగులు

(మొదటి తరువాయి)



తెరువగానే ఓ దుండగుడు పిస్టల్ తీసి నాలుగుసార్లు కాల్చాడు. అనంతరం వారిద్దరూ అక్కడి నుంచి పారిపోయారని పోలీసులు పేర్కొన్నారు. కాగా.. గాయపడిన మంత్రి ప్రమోద్‌ను గ్రామస్థులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.కాగా.. హత్య ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. త్వరలోనే దుండగులను పట్టుకుంటామని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజయ్ పాల్ శర్మ తెలిపారు. ఈ హత్య ఘటనపై సమాచారం అందిన వెంటనే జౌన్‌పూర్ లోక్‌సభ అభ్యర్థి కృపా శంకర్ సింగ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పుష్పరాజ్ సింగ్ సహా పలువురు బీజేపీ నేతలు జిల్లా ఆస్పత్రికి చేరుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లు మాట్లాడారు

(మొదటి తరువాయి)

నమ్మకం లేదు అందుకే దింపేస్తారంట.. దింపేస్తారంట అంటున్నారన్నారు. కాంగ్రెస్ లోంచి ఎవరైనా మరో ఎకనాథ్ షిండే లా 40 మంది ఎమ్మెల్యే ల తో వస్తే అప్పుడు దిగిపోతుందేమో అంటూ ఆమె విమర్శించారు.అంతేకాకుండా..'కాంగ్రెస్ లో రేవంతే మరో ఏక్నాథ్ షిండే అవ్వొచ్చు అనే విమర్శలు వస్తున్నాయి. గతం లో కేసీఆర్ కూడా అహకారపూరిత మాటలు మాట్లాడి ఇప్పుడు ఎక్కడున్నారో చూసాం. బీఆరెస్, బీజేపీ ఒక్కటే అంటూ తప్పుడు ప్రచారం చేసి అధికారం లోకి వచ్చింది మీకు గుర్తులేదా..? 60 ఏళ్ళు అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చెప్పాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ మహిళలకు మరుగుదొడ్లు కట్టించి ఇచ్చాము. రేవంత్ కు దమ్ముంటే ఇచ్చిన అరు గ్యారంటీలు అమలు చేసి చూపండి. మోడీ గారి గురించి మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డి కి లేదు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయిందో లేదో అప్పుడే అహంకారం వచ్చిందా..? మోడీ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తే మైలేజీ వస్తుంది అనుకుంటున్నావేమో ఖాబార్దార్ రేవంత్ రెడ్డి. నోటికొచ్చినట్లు మాట్లాడితే వెంటపడి తరిమేస్తాం. మొన్న మోడీని కలిసిన అపవాదాన్ని తొలగించుకునేందుకు రాజకీయ విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం. సీఎం రేవంత్ రెడ్డి, వాళ్ల పార్టీ అభ్యర్థి ఇద్దరు నాగర్ కర్నూల్ పార్లమెంట్ వాసులే ఇక్కడికొచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే బుద్ధి చెప్తారు.' అని డీకే అరుణ వ్యాఖ్యానించారు.

# ఉద్యోగాల పేరుతో రష్యా మోసం

(మొదటి తరువాయి)

వ్యవహారాల శాఖ ప్రకటించింది. 'రష్యాలో ఉద్యోగాల పేరుతో భారీ మోసాలు జరుగుతున్నాయి. ఉద్యోగాల పేరిట ప్రైవేట్ సైన్యంలో చేరుస్తున్నారు. అలాంటి వాళ్లను గుర్తించి వెనక్కి రప్పించే ప్రయత్నంలో ఉన్నాం' అని విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో ఈ మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్ గుర్తించినట్లు తెలిపింది కేంద్రం. మోసకారి మాటలతో రష్యా ప్రైవేట్ సైన్యంలో భారతీయుల్ని చేరుస్తున్న ఏజెంట్లను సీబీఐ గుర్తించిందని.. పలువురిపై కేసులు కూడా నమోదు చేసిందని కేంద్రం తెలిపింది. రష్యాలో ఉద్యోగాల పేరిట.. ఏజెంట్ల ఇచ్చే మోసపూరిత ప్రకటనలు నమ్మొద్దంటూ అప్రమత్తం చేసింది కేంద్రం. ఈ ముఠాలు 35 మంది భారతీయుల్ని రష్యాకు తరలించినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో ఎంతమంది ఉక్రెయిన్ యుద్ధంలో ఉన్నారన్నది స్పష్టత రావాల్సి ఉంది

# రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదు గుడ్డి గుర్రం

(మొదటి తరువాయి)

చేపట్టిన ధర్నా ముగిసింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళల వాటా మహిళకు రావాలని.. గత ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారన్నారు. ఒక అమ్మాయి చనిపోతే రాజకీయానికి వాడుకున్నారని మండిపడ్డారు. కోర్టు తీర్పు పేరు చెప్పి రేవంత్ రెడ్డి తప్పించుకున్నా రన్నారు. జీవో 3 నిజమైతే 30వేల ఉద్యోగాల్లో ఎంత రిజర్వేషన్లు అమలు చేశారని ప్రశ్నించారు. నిరుద్యోగులు కన్ఫ్యూజ్‌లో ఉన్నారన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

. చరిత్రలో మహిళలతో పెట్టుకున్న వారు ఎవరు బాగుపడరని.. తమ పోరాటం మహిళలకే కానీ పురుషులకు అన్యాయం చేయాలని కాదన్నారు. హారిజాంటల్ పద్దతిలో రిజర్వేషన్ పద్ధతి అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# నగరం శిఖలో డబుల్ డెక్కర్ కారిడార్

(మొదటి తరువాయి)

సికింద్రాబాద్‌లో రహదారి విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్‌కు కంటోన్మెంట్ ప్రాంతంలోని నిబంధనలు ఆటంకంగా మారాయి. సమస్య పరిష్కారానికి గత పాలకులు చిత్తశుద్ధి చూపకపోగా, వ్యక్తిగత అహం, రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా భావించడంతో రక్షణ శాఖ నుంచి అనుమతులు సాధించలేకపోయారు. 2019లో మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి ఆ మరుక్షణం నుంచే ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. సికింద్రాబాద్ ప్రాంతంలో రహదారుల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో రక్షణ శాఖ స్టాండింగ్ సభ్యునిగా ఉన్న రేవంత్ రెడ్డి ఆ కమిటీ సమావేశాల్లోనూ కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విషయంలో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై చర్చను కొనసాగించేవారు. ఇటీవల శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో ఈ అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది జనవరి అయిదో తేదీన స్వయంగా కలిసి రాజధాని



నగరంలో కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విస్తరణ రక్షణ శాఖ భూములు తమకు అప్పగించాలని, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అంగీకరిస్తూ మార్చి ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది. వెంటనే రంగంలోకి దిగిన రాష్ట్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఎన్‌హెచ్-44పై సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి మొదలై తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫాం రోడ్డు వద్ద ముగుస్తుంది. ఈ మొత్తం కారిడార్ పొడవు 5.320 కిలోమీటర్లు. ఇందులో ఎలివేటెడ్ కారిడార్ 4.650 కిలోమీటర్లు ఉంటుంది. అండర్ గ్రౌండ్ టన్నెల్ 0.600 కి.మీ ఉంటుంది. మొత్తం 131 పియర్స్ (స్తంభాలు) ఉంటాయి. మొత్తం ఆరు వరుసల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. ఎలివేటెడ్ కారిడార్‌పైకి రాకపోకలు సాగించేందుకు వీలుగా బోయినపల్లి జంక్షన్ సమీపంలో ఇరువైపులా (0.248 కి.మీ. వద్ద), (0.475 కిలోమీటర్ వద్ద) రెండు చోట్ల ర్యాంపులు నిర్మిస్తారు%ౌ% ఇది పూర్తయిన తర్వాత ఈ ఎలివేటెడ్ కారిడార్‌పై మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఫలితంగా ఆ మార్గంలో ప్రయాణం మరింత క్షేమంగా, వేగంగా, సుఖవంతంగా సాగనుంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న ప్రాంతంలో ప్యారడైజ్ జంక్షన్ వద్ద రోజుకు సగటున 1,57,105 వాహనాలు (ప్యాసింజర్ కార్ యూనిట్ ఫర్ డే -పీసీయూ) పయనిస్తుంటే, ఓఆర్ ఆర్ జంక్షన్ సమీపంలో 72,687 వాహనాలు పయనిస్తున్నాయి. ఇరుకైన రహదారి కావడం, ఇంత పెద్ద మొత్తంలో వాహన రాకపోకలతో నిత్యం వాహనదారులు, ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. తరచూ రహదారి ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. అత్యవసర సమయాల్లో గమ్యాన్ని చేరుకోలేక ప్రయాణికులు తీవ్ర ఒత్తిడి, అసహనానికి గురవుతున్నారు. వాహన రద్దీతో గంటలకొద్ది ట్రాఫిక్ నిలిచిపోతుండడంతో ఇంధనానిని భారీగా వ్యయం అవుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సమయం కలిసిరావడంతో పాటు ఇంధనంపై అయ్యే వ్యయం తగ్గుతుంది. ప్రమాదాల సంఖ్య తగ్గిపోనుంది.

# బీజేపీ అనేది పెద్ద కుటుంబం

(మొదటి తరువాయి)




కార్యకర్తలకు టికెట్ ఇవ్వాలన్నారు. తాను కూడా అవమానాలకు గ ు ర య్యా న ని.. కార్యకర్తలకి అన్యాయం జరిగితే ప్రశ్నించే వ్యక్తిని అంటూ ఆయన తెలిపారు. చాలా మంది పోటీ చేసిన వారు పార్టీనీ వదిలి వెళ్ళిపోయారు .. దీంతో కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారన్నారు.బీజేపీ కార్యకర్తల మీద కేసులు పెట్టించిన వారిని, కార్యకర్తలను రాచి రంపాన పెట్టిన వారినీ పార్టీలో చేర్చుకోవడాన్ని వ్యతిరేకిస్తానని, అడ్డుకుంటానని బండి సంజయ్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్‌కు12 వేల కోట్ల ప్రాజెక్ట్‌లు తీసుకొచ్చానని వెల్లడించారు. వినోద్ కుమార్‌ను ఆయన పార్టీ కార్యకర్తలే గుర్తు పట్టరన్నారు. గత ఎంపీ కరీంనగర్‌కు చేసిందేమీ లేదని, అయన చేసి ఉంటే లక్ష ఓట్లతో నన్ను ఎలా గెలిపించారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పోటీ చేయాలా వద్దా అనే ఆలోచనలో ఉన్నారన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ కు ఓటు వేసి తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం అవుతోందని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిందని తాము హామీల్ని అమలు చేయలేక పోతున్నామని కాంగ్రెస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. 6 గ్యారంటీలు అమలు చేస్తేనే ఆ పార్టీకి ప్రజలు ఓటు వేస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తన పాలనకు రెఫరెండం అని రేవంత్ అనడం స్వాగతిస్తున్నానన్నారు.

## భారత్-చైనా పశ్చిమ సరిహద్దులో
# సైన్యం మోహరింపు

(మొదటి తరువాయి)

మోహరించారు.532 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును భారత సైనికులు మరింత సురక్షితంగా ఉంచనున్నారు. ఈ ప్రాంతం గత దశాబ్దంలో భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు మరియు అభివృద్ధిని చూసింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని కూడా ప్రోత్సహించారు. 2020లో చైనాతో జరిగిన ఘర్షణలో కనీసం 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. భారత సైనికులు కూడా చైనాకు తగిన సమాధానం ఇచ్చారు. అయితే ప్రపంచంలో పరువు నష్టం జరుగుతుందనే భయంతో చైనా తన సైనికుల మరణాల సంఖ్యను వెల్లడించలేదు. ఈ సంఘటన తర్వాత 2021 సంవత్సరంలో చైనాతో సరిహద్దులో గస్తీ కోసం భారత్ అదనంగా 50,000 మంది సైనికులను మోహరించింది.ఈ సంఘటన నుండి భారతదేశం, చైనా సరిహద్దు ప్రాంతాల వెంబడి సైనిక సంబంధిత మౌలిక సదుపాయాలను పెంచాయి. మరిన్ని దళాలను మోహరించడంతో పాటు తమ సరిహద్దుల వెంబడి క్షిపణులు, విమానాలను మోహరించాయి. 2020లో మనం ఎదుర్కొన్న ఇలాంటి పరిస్థితినే మనం ఎదుర్కొనే అవకాశం ఉందని, అందుకే అన్ని వేళలా యాక్టివ్‌గా ఉంటామని భారత రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనే ఇటీవల చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైనికుల మనోధైర్యాన్ని పెంచడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. భారత్‌పై చెడు దృష్టి సారించే ఎవరికైనా తగిన సమాధానం ఇవ్వడానికి వారు సమర్థులు.. సిద్ధంగా ఉన్నారు. జపాన్‌లో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ.. భారత్‌తో సుదీర్ఘకాలంగా కుదుర్చుకున్న లిఖితపూర్వక ఒప్పందాలను చైనా అనుసరించడం లేదని అన్నారు. గాల్వాన్ ఘటనను ఆయన ప్రస్తావించారు. అదే సమయంలో దీనికి బాధ్యుడిని చేసింది.

# అమ్మకు కష్టం వచ్చింది అమ్మను ప్రభుత్వంమే ఆదుకోవాలి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా :

మధిర : ఏడుపదులు వయసులో ఎర్రని ఎండలో కాళ్ల సందున చెప్పును ఒడుపుగా పట్టుకుని ఆరే తో కుట్టు కుట్టు పొందికగా వేస్తూ జానెడు పొట్ట కోసం మహిళా దినోత్సవం రోజున ఆమె పడుతున్న కష్టం చూసి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు,స్వయాన ఉపముఖ్యమంత్రి ఇంటికి కూత వేటు దూరంలో ఎస్బిఐ బ్యాంకు ప్రక్క సందులో రోడ్డుమీద ఈ సన్నివేశం మీడియా కంట పడింది,వివరాలు ఇలా ఉన్నాయి, మధిర కళామందిరం రోడ్ లోని ఎస్సీ కాలనీకి చెందిన ఏసుపోగు మారతమ్మ (70) సంవత్సరాలు వయసులో చెప్పులు కుడుతూ శ్రమైక జీవన సౌందర్యానికి ఆమె కలికితు రాయి అనవచ్చు,చెప్పులు కుట్టే వృత్తిలో నిత్యం కష్టపడుతూ కుటుంబ భారాన్ని మోస్తున్నారు,ఎండలో ఆమెను పలకరించినప్పుడు తనకు ఉండటానికి కూడా ఇల్లు లేదని ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నానని,అందరూ వచ్చి ఫోటోలు తీసుకుని పోయే వారు మాత్రమే కానీ సాయం చేసే వారు ఎవరూ లేరని ,ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ తమ బ్రతుకులు మారడం లేదని ఆమె నిర్వేదంగా అన్నారు మహిళా చైతన్యం గురించి గొప్పలు చెప్పుకునే మహిళా దినోత్సవం రోజున ఆ అమ్మకు వచ్చిన కష్టాన్ని ప్రభుత్వాలు తీరుస్తాయో లేదో చూద్దాం.

# సింగరేణి కాలుష్యంతో అంతుచిక్కని విష జ్వరాలు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా సత్తుపల్లి :

మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలు అంతు చిక్కని విష జ్వరాలతో విలవిలాడుతున్నారు. చిన్న పిల్లల దగ్గర నుండి ముసలి వారి వరకు ఈ జ్వరం బారిన పడ్డారు. కాలనీలో ఒక్కరోజు వ్యవధి లోనే 20 మంది ఈ జ్వరం బారిన పడటం గమనార్హం. తీవ్రమైన ఒళ్ళు,కీళ్ల నొప్పులు, జ్వరం, వాంతులు తో కూడిన లక్షణాలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.మా కాలనీకి అతి సమీపాన నిర్మించిన సైలోబంకర్ నుండి వెలువడే బొగ్గు మసి వల్లనే మాకు ఇలాంటి రోగాలు సంక్రమిస్తున్నాయని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా సింగరేణి అధికారులు స్పందించి మా ప్రాణాలను కాపాడాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు. ఈ జ్వరాలపై ప్రభుత్వ వైద్యాధికారిని వివరణ కోరగా కిష్టారం లోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు మాత్రమే పై లక్షణాలతో ఆసుపత్రిలో చేరుతున్నారని రక్త పరీక్షలు నిర్వహించిన టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలుగా నిర్ధారణ కావడం లేదని ఇతర పరీక్షల కోసం రక్త నమూనాలను ఖమ్మం పంపినట్లు వివరించారు.



**ఎమ్మెల్యే చొరవతో హెల్త్ క్యాంప్**

మండల పరిధిలోని కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీవాసులు అంతుచిక్కని విష జ్వరాలతో బాధపడుతున్నారని తెలుసుకొని తక్షణమే కాలనీవాసులకు వైద్య సహకారాలు అందాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి గంగారం పి.హెచ్.సి వైద్య అధికారి అవినాష్ ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం అంబేద్కర్ నగర్ కాలనీలో హెల్త్ క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఇబ్బందికర ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారిని అంబులెన్స్ ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచారు.

# కనులవిందుగా శివ - పార్వతులకు కళ్యాణ మహోత్సవం

**- తండోపతండాలుగా భక్తులు**
**- శివరాత్రి వేడుకలకు పోలీసుల భారీ బందోబస్తు**
**- నమో శివాయ అంటు మార్మోగిన శివాలయాలు**



తరణాలు / కామారెడ్డి :
కనులవిందుగా శివ - పార్వతులకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారని ఆలయ ప్రధాన అర్చకులు ప్రభు పంతులు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తండోప తండాలుగా భక్తులు తరలివచ్చారని అన్నారు. శివరాత్రి వేడుకలకు పోలీసుల భారీ బందోబస్తు నిర్వహించారు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వయంభూ బుగ్గ రామలింగేశ్వర స్వామి పవిత్ర పుణ్య క్షేత్రం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట శ్రీ స్వయం భూ బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో శ్రీ పార్వతీ రాజరాజేశ్వరుల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించామన్నారు. శుక్రవారం ఉదయం 10.30గంటలకు కళ్యాణ వేడుక ప్రారంభమైంది. ఉత్సవమూ ర్తులను ఘనంగా ఎదుర్కొళ్లలతో ప్రధాన అర్చకులు ప్రభు స్వామి వేదమంత్రావాలతో కళ్యాణతంతుకు తెరలేపారు. మేళాతాళాలు , మంగళ వాయిద్యాల మధ్య కళ్యాణమూర్తులను పల్లకిసేవలో ఎదుర్కొళ్ళతో అత్యంత అంగరంగ వైభవంగా కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. కళ్యాణ వేదిక పై ఉత్సవ మూర్తులను అర్చకులు ప్రతిష్ఠించి వివాహా కార్యక్రమ పూజలను నిర్వహిం చారు. వివాహా శుభముహూర్తం ఘడియలు ఆసన్నం కాగానే అర్చకులు కల్యాణమూర్తుల నుదుటన ముత్యపు బాసింగాలను ధరింపజేశారు. యజుర్వేద శాస్త్రం ప్రకారం వేదపండితులు, అర్చ కులు స్వామివారికి యజ్ఞోపవీత ధారణను గావించారు. ఉత్సవమూర్తులను ఎదురేదురుగా కూర్చుండబెట్టి విగ్రహాల పై జీలకర్ర బెల్లం పెట్టి అడ్డుగా తెరను ఏర్పాటు చేశారు. కళ్యాణ ఘడియలు రాగానే అర్చకులు కళ్యాణమూర్తులకు అడ్డుగా ఉన్న తెరను తొలగించి హైందవ సంప్రదా యం ప్రకారం శాస్త్రోక్తంగా శ్రీ పార్వతీదేవికి మాంగ ల్యధారణ గావించి శ్రీ పార్వతీ - రాజరాజేశ్వరుల దివ్యకళ్యాణాన్ని జరిపించారు. అనంతరం మాచ రెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు రామారెడ్డి జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు పురప్రముఖులు , ఉత్సవ మూర్తులపై అక్షింతలు వేసి మొక్కలు తీర్చుకున్నారు. కళ్యాణ తంతు జరిగే కళ్యాణ వేదికను గతంలో కంటే ఈసారి వివిధ రకాల పూలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. దీంతో ఆలయానికి నూతన శోభ సంతరించు కున్నది. కళ్యాణవేదిక పరిసర ప్రాంతాలు శివ పార్వతులతో కిక్కిరిశాయి. ప్రధాన అర్చకులు కళ్యాణతంతును కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం లోయపల్లి నర్సింగరావు మాట్లాడుతూ ,ఆలయ అభివృద్ధి కొరకు లక్ష రూపాయలు సమర్పిస్తానని చెప్పారు. భక్తులు వెంట తెచ్చిన కట్నకానుకలు హుండీలో వేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. శివ మాల విసర్జన కు ప్రత్యేక ఘట్టం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయసిబ్బంది దగ్గర ఉండి పర్యవేక్షించారు. వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీపీలు జెడ్ పి టి సి లు మాజీ ఉప సర్పంచులు, వీఐపీలు, భక్తులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంటలకు నీరందించాలి

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాపర్తి సోమయ్య...**



తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి:
పంటలకు నీరందక ఎండిపోతున్న పంటలకు ప్రభుత్వం వెంటనే రిజర్వాయర్ ద్వారా చెరువులు, కుంటలు నింపి పంట పొలాలకు నిరంధించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపూర్, హిమ్మత్ నగర్ గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువు ఆయకట్ట పరిధిలోని రైతులు సాగుచేసిన వారిపై నీరు లేక ఎండుతుందన్నారు. నీరు పుష్కలంగా ఉందని రైతులు ఎంతో ఆశగా నాట్లు వేశారు. కానీ వర్షాభావ పరిస్థితుల వల్ల నీరు రాకపోవడంతో రైతులు ఆశలు ఆవిరయ్యాయి. ప్రస్తుతం పంట పొలాలు పొట్ట దశలో ఉన్నాయి. పంటను కాపాడుకోవడానికి రైతు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. అయినా వారి శ్రమ ఫలించడం లేదు. వర్షా బావ పరిస్థితి ల నేపథ్యంలో పంటలకు నీళ్లు అందక పచ్చని పొలాలు నిలువునా ఎండు తున్నాయి. ఆరుకాలం కష్టపడి నీరు పొలాలకు అందకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో పచ్చని పొలాలను పశువులను మేపుతున్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని రిజర్వాయర్ లో ఉన్న నీళ్లను కాలువల ద్వారా చెరువులను,కుంటలను నింపి రైతు పొలాలకు నీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెండ్లి యాదగిరి ,ఎర్ర రవి, గోనె సోమన్న, జల్లెల సతీషు, బక్కం కరుణాకర్ ,ఎల్లయ్య ,పరుశరాములు ,కుడిమాల మల్లేశం, పులి ఆకనాథం ,జల్లెల్ల రవి,నీరటి కొమురయ్య, రైతులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
శ్రీ భద్రకాళీ దేవస్థానములో మహాశివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని శుక్రవారం రోజు తేది: 08-03-2024 ఉదయం గం౹౹ 5-00ల నుండి శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల దర్శనానికి వేలాదిగా భక్తులు పోటెత్తారు. తొలుత వాంఛితార్థ ప్రదాయకుడైన వల్లభ గణపతిని దర్శించి భద్రేశ్వర స్వామివారికి పంచామృతాలతో ఫలరసాలు ఇతర విశేష ద్రవ్యాలతో అభిషేకార్చనాదులు, భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. శంకరుని యొక్క ఐదు ముఖాలు అవి తత్పురుష,అఘోర, సద్యోజాత,వామదేవ,ఈశాన ముఖాలుగా అవి పృథ్వీ,జల,తేజో, వాయురాకాశ తత్వాలకు ప్రతీకలుగా శాస్త్రాలు చెబుతోండగా అట్లాంటి శంకరుని యొక్క ఐదు ముఖాలు దక్షిణ భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్లో పంచారామాలుగా తమిళనాడులో పంచభూతలింగ క్షేత్రాలుగా వేరువేరు ప్రాంతాలలో నెలకొనియుండగా అట్లాంటి పంచభూతాత్మకమైన శంకరుని ఐదు ముఖ లింగాలు ఈ భూమండలంలో ఒకే నగరంలో ఉన్న పరమపావనమైన పుణ్యక్షేత్రంగా తెలంగాణా రాష్ట్రంలోని వరంగల్ మహానగరం చరిత్ర ప్రసిద్ధిగాంచింది. అవి వరంగల్ కోటలోని స్వయంభూ శ్రీ శంభులింగేశ్వరాలయం (పృథ్వీ లింగం), మట్టెవాడలోని శ్రీ భోగేశ్వరాలయం (జల లింగం), శ్రీ భద్రకాళీ క్షేత్రంలోని శ్రీ భద్రేశ్వరస్వామి (తేజో లింగం), హనుమకొండలోని శ్రీ సిద్ధేశ్వరాలయం(వాయు లింగం) మరియు మడికొండ మెట్టుగుట్టలోని శ్రీ రామలింగేశ్వర (ఆకాశ లింగం) ఆలయాలు కాగా అందులో వరంగల్ హనుమకొండ జంటనగరాల నడిబొడ్డులోనున్న శ్రీ భద్రకాళి క్షేత్రంలోని భద్రేశ్వరస్వామి దర్శనమాత్రంతోనే సమస్త పాపాలను భస్మీపటలం చేసి సకలైశ్వరాల్యలను, ఆయుర్దాయాన్ని ప్రసాదించి మానవ జన్మకు పరమార్థమైన ముక్తిని కూడా ప్రసాదిస్తాడని స్థలపురాణం చెబుతోంది.శుక్రవారం రోజు ఉదయం టూరిజం శాఖ కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు ,వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా నందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ,ఎం.ఎల్.ఏకు ఆలయ అధికారులు, అర్చకులు వేదస్వస్తి, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింజేసి శ్రీ భద్రేశ్వరస్వామివారికి అభిషేకం నిర్వహించించారు. తదుపరి ఆలయ మహామండపంలో ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి కార్యనిర్వహణాధికారి శేషభారతి ప్రసాదములు అందజేశారు. కేంద్ర మంత్రి కార్యక్రమంలో మాజీ ఎం.ఎల్.ఏ మార్తినేని ధర్మారావు,గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,కొండేటి శ్రీధర్,సత్యపాల్ రెడ్డి,కీర్తిరెడ్డి, రావు పద్మ, ఘంటా రవికుమార్ తదితరులున్నారు. ఈ రోజు అమ్మవారికి డా?



సురేష్ గీరగాని, డా? స్వాతి దంపతులు అమ్మవారికి 50 గ్రాముల 870 మిల్లీ గ్రాముల బంగారు కాసుల పేరు సమర్పించారు.జాగరణ చేసే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు శాస్త్రీయ సంగీత నృత్య కార్యక్రమాలు భక్తులను అలరించాయి. కార్యనిర్వహణధికారి భక్తులకు జరిపిన ఏర్పాట్లు ప్రశంసా పాత్రమయ్యాయి. భక్తులు జరిపిన శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఒక దివ్యానుభూతిని భక్తులకు ప్రసాదించింది.

## రంజాన్ నెల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి
పట్టణంలోని 47వ,వార్డు ఇస్లాంపుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యంఎ అలీమ్ రూపొందించిన రంజాన్ నెల క్యాలెండర్లను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ యంపిపి జిందా,ఇర్ఫన్,ఇమ్రాన్ ఫహీం బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ వేములపల్లి మండలం గ్రామంలో శుక్రవారం నాడు మహా శివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు హర హర మహాదేవ శంభో శంకర అంటూ పూజలు,పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.శ్రీ రామలింగ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ విచ్చేసినటువంటి భక్తులకు ఇబ్బంది లేకుండా వాటర్ సౌకర్యం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అనంతరం రెండు వేల మంది భక్తులకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలంకారాలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు దంపతులు, మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్ పిల్లల కృష్ణయ్య మిరియాల శంబాయ్య మాజీ ఎంపిటిసి వల్లంపట్ల అబ్రహం కోటయ్య వార్డ్ మెంబర్ మెరుగు జానీ కోల పెద్ద సైదులు భయ్యా సైదులు ముండ్ల కళ్యాణ్ గంట కృష్ణయ్య మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ జానకి రాములు మెరుగు అరుణ్ ముత్యాల రవి వాకిటి ఎల్లయ్య లింగారెడ్డి మరియు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.ది

## తెలంగాణ మీడియా అకాడమి సన్మానించిన టిఎస్ఎండిపిఏ నాయకులు



తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి
హైదరాబాదులో టియుడబ్ల్యూ జే కార్యాలయంలో తెలంగాణ స్మాల్ మీడియం డైలీ అండ్ పిరియాడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది వారికి జర్నలిస్టుల సమస్యలపై మెమోరండం ఇచ్చి పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ స్మాల్ మీడియం అండ్ డైలీ పిరియాడికల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాతంగి దాస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోటగిరి దైవాదినం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్ అలీరాష్ట్ర ఉపాధ్యక్షులు సోమవరపు యాదయ్య ,, చిట్యాల శ్రీనివాస్ కోటగిరి చంద్రశేఖర్ రాష్ట్ర కోశాధికారి కొమ్మరాజు శ్రీనివాసులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎండి మక్సుద్ అహ్మద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల వెంకటయ్య జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, సంధ్యాల విద్యాసాగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ అఫ్జల్ ఖాన్ జిల్లా కమిటీ సభ్యులు వీరెల్లి వెంకటరమణ, శ్రీరంగం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## భారత హెలికాప్టర్, సిబ్బందిపై ఇక పూర్తి నియంత్రణ మాదే

తరంగాలు-మాలె: క్రమంగా చైనా పంచన చేరుతున్న మాల్దీవులు భారత వ్యతిరేక వైఖరికి మరింత పదును పెడుతోంది. ఇప్పటికే తమ భూభాగం నుంచి భారత సైనికులను పంపించేయాలని నిర్ణయించగా తాజాగా మరో ముందడుగు వేసింది.భారత్ అందజేసిన హెలికాప్టర్, దాన్ని నిర్వహిస్తున్న సిబ్బందిపై పూర్తి నియంత్రణను తమ చేతుల్లోకి తీసుకుంటున్నట్లు 'మాల్దీవుల జాతీయ రక్షణ దళం గురువారం ప్రకటించింది.భారత దళాల ఉపసంహారణపై చర్చలు కొనసాగుతున్నాయని ఎంఎన్డీఎఫ్లోని 'ప్లాన్స్, పాలసీ, రీసోర్సెస్ విభాగం' డైరెక్టర్ కర్నల్ అహ్మద్ ముజుథబ మహమ్మద్ తెలిపారు. మే 10 తర్వాత మాల్దీవుల భూభాగంపై విదేశీ దళాలు ఉండొద్దని అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ఆదేశించినట్లు గుర్తుచేశారు. మరోవైపు మాల్దీవులక అందజేసిన హెలికాప్టర్ను నిర్వహిస్తున్న సైనిక సిబ్బంది స్థానంలో సాధారణ పౌర నిపుణుల బృందాన్ని పంపినట్లు భారత్ గతవారం ప్రకటించిన విషయం తెలిసిందే. నిరుడు జరిగిన ఎన్నికల్లో చైనా అనుకూల ముయిజ్జు.. భారత్ అనుకూల మహమ్మద్ సోలీని ఓడించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు భారత దళాలు తమ భూభాగం నుంచి వైదొలగాలని అధికారం చేపట్టిన కొన్ని రోజులకే ప్రకటించి వివాదానికి తెరతీశారు. మరోవైపు భారత్తో కుదుర్చుకున్న 100 ఒప్పందాలను సమీక్షిస్తామని ఇటీవల ప్రకటించారు. సముద్రగర్భ సర్వేలు నిర్వహించడానికి గతంలో భారత్తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని పునరుద్ధరించబోవడం లేదని తెలిపారు.

# ప్రముఖ వైద్యులను విశిష్ట సేవలందించిన మహిళలను ఘనంగా సన్మానించడం జరిగింది





తరంగాలు //ఖమ్మం టౌన్ //

ప్రముఖ సామాజిక నాయకులు గుంతటి వీరభద్రం జంగం లక్ష్మణరావు లింగాల రవికుమార్ కనకయ్య జమ్మి జైపాల్ పలువురు వక్తలు మహిళల యొక్క సేవలను కొనియాడారు. మహిళల యొక్క హక్కులను కాపాడ్డానికి నిరంతరం కృషి చేస్తామని ఆయా సంఘాల నాయకులు తెలిపినారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని "పే బ్యాక్ టు సొసైటీ", "డా బి ఆర్ అంబేద్కర్ సంగం", "ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ " తరపున సామాజిక సేవ చేసే కార్యకర్తలు, డాక్టర్లు ఐన డా స్వర్ణ కుమారి, డా అంబటి విమల, డా శశా%శీ%క, డా ఉషశ్రీ, జాతీయ వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడలిస్ట్ %ు% నాలుగు సార్లు పథకాలు సాధించిన "వేముల సాహితీ" లెక్చరర్ కామా విజయలక్ష్మి మరియు ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీమతి కృషవేణి లను శాలువాలతో సత్కరించి, బొకేలతో అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పే బ్యాక్ టు సొసైటీ తరపున జంగం లక్ష్మణ్ రావు చిహెచ్ కనకయ్య, జమ్మి జైపాల్ లు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సంఘ జిల్లా సభ్యులు గుంతేటి విరభద్రం, అంబేద్కర్ సంగం తరపున లింగాల రవికుమార్, డా బాబురత్నాకర్, డా శివకృష్ణ, పాగా బాబురావు(రిపోర్టర్), తెలంగాణా శ్రీనివాస్, తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం, వి మోహన్, గాదరి బాబు, జి శ్రీనివాస్ శాన్వి హాస్పిటల్ మేనేజర్ అంజన్న తదితరులు పాల్గొన్నారు. భాద్యులు వీరభద్రం, రవి, జైపాల్, కనకయ్య, లక్ష్మణ్ రావు లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తూ ముందుకు పోవాలని ఆకాంక్షిచారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

**-ఎదునూరి లక్ష్మయ్య కుటుంబానికి పరామర్శ**

**-చుక్క ఎల్లయ్య కుటుంబాన్ని పరమార్శించి 50 కేజీల బియ్యం అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్**






తరంగాలు/కేసముద్రం/

శుక్రవారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో బిజెపి నాయకులు ఎదునూరి మహేందర్ తండ్రి లక్ష్మయ్య కిడ్నీలు ఫెయిల్యూర్ కావడంతో ఇటీవల మరణించగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్ గౌదడ్, అదేవిధంగా కాంగ్రెస్ నాయకులతో పాటు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి లక్ష్మయ్య ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చుక్క ఎల్లయ్య (35) ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి పరామర్శించి 50 కేజీల బియ్యం సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య, కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్,వైస్ ఎంపీపీ మూరగుండ్ల అనంత రాములు, సిపిఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ పేదవాని రవి గౌడ్,వార్డు సభ్యులు కొంతం శ్రీనివాస్,పోడేటి దినేష్ గౌడ్,బుగ్గల చంద్రం,వేల్పుల యాకయ్య,ముప్ప శ్రీకాంత్,గుడ్డేటి రాము, జల్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## బ్రహ్మకుమారి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శివరాత్రి మహోత్సవం



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

మహాశివరాత్రి మహోత్సవము సందర్భముగా ప్రజాపిత బ్రహ్మా కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము వరంగల్ శాఖ వారిచే స్టేషన్ రోడ్ లోని రాధా కృష్ణ గార్డెన్ (మహేశ్వరి గార్డెన్) లో శివరాత్రి మహోత్సవాన్ని ఘనముగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమములో వరంగల్ సబ్ జోన్ నిర్వాహకురాలు రాజయోగిని బ్రహ్మాకుమారీ సవిత శివరాత్రి ఆధ్యాత్మిక రహస్యాన్ని తెలియజేస్తూ శివుడు అనగా కళ్యాణకారి,మంగళకారి,శుభకరి, సర్వాత్మల పిత పరమాత్ముడు ఈ కలియుగమనే కాళ రాత్రి లో అవతరించి సర్వాత్మలను పావనముగా తయారుచేయుటకు సహజ జ్ఞానము రాజయోగముల శిక్షణనిస్తున్నారని తెలియజేసారు. మనలోని దుర్గుణాలను, అవగుణాలను, దుర్వ్యసనాలను తొలిగించుకొనుటకు ఈరోజు శివరాత్రి సందర్భముగా దృఢ సంకల్పము చేసినట్లయితే పరమాత్మ శివుని ఆశీషులతో పాటు సహాయము కూడా లభిస్తుంది. ఈ కార్యక్రమములో విశేషముగా 108 శివలింగముల దివ్య దర్శనము స్టాల్, సహస్ర జ్యోతిర్లింగముల దివ్య దర్శనము,మంచు పర్వతాల మధ్యన శివునికి క్షీరాభిషేకం మరియు విశ్వ నవ నిర్మాణ చిత్ర ప్రదర్శనము స్టాల్స్ ను భక్తుల సందర్శనార్థము ఏర్పాటు చేయనైనది. కార్యక్రమములో కల్వ నాగరాజు,బజ్జూరీ వైకుంఠం,బజ్జూరి పూర్ణచందర్, బి కే మూర్తి, బి కే సుధాకర్, బి కే శశిధర్,బ్రహ్మ కుమారీ బ్రహ్మ కుమారులు కార్యక్రమములో పాల్గొన్నారు.

## వేయి స్తంభాల గుడి కళ్యాణ మండపం పునరుద్ధరణ చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి



వెయ్యి స్తంభాల గుడి పునరుద్ధరణ అనంతరం శివునికి మందిరాన్ని అంకితం చేసిన సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.....ఏ ఎస్ ఐ అధికారులకు చాలా పరిమితులున్నాయి.ఆ పరిమితుల్లోనే వాళ్లు పనిచేస్తారు. వీటి కారణంగా కాస్త ఆలస్యమైన మాట వాస్తవమే.ప్రాచీన కట్టడాలను కాపాడాల్సిన బాధ్యత.ఇలాంటి కట్టడాల గోడలపై రాతలు, చెక్కడాలు చేయడం వల్ల మన సంపదను మనమే పాడుచేసుకుంటున్నాం. ప్రభుత్వాలకు సహకరిస్తూ.. వీటిని కాపాడుకోవడాన్ని మన బాధ్యతగా భావించాలి.దేశ చరిత్రలో కాకతీయుల పాలనాకాలం స్వర్ణయుగం లాంటిది. వ్యవసాయం మొదలుకుని.. కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, చేతివృత్తులకు వారు ఇచ్చిన ప్రాధాన్యత ఇవాళ్టి కూడా రీసెర్చ్ టాపిక్.అలాంటి కాకతీయుల కళావైభవానికి ఇవాళ భక్తులకు అంకితమైనటువంటి ఈ వేయి స్తంభాల మండపం ఓ మచ్చుతునక.1163లో కాకతీయ పాలకుడైన రుద్రదేవుడు ఈ ఆర్కిటెక్చురల్ మార్వెల్ (ఇంజనీరింగ్ అద్భుతం)ను నిర్మించారు. అప్పట్లోనే దీన్ని నిర్మించేందుకు 72 ఏళ్లు పట్టిందని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.1324-25లో తుగ్లక్ సైన్యం చేసిన దాడిలో ఈ మందిరం కొంతమేర ధ్వంసమైంది.దీంతోపాటుగా ఈ మందిరంలో ఉన్నటువంటి.. సూర్య, వాసుదేవ విగ్రహాలను తుగ్లక్ సైన్యం తీసుకెళ్లింది.మధ్యయుగ కాలంనాటి ఈ గుడి.. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక కేంద్రంగా ప్రత్యేకతను చాటుకుంది. ఇక్కడున్న మండపంలో గ్రామసభలు, నాట్య కార్యక్రమాలు నిర్వహించుకునేవారు. 132 స్తంభాలున్న కళ్యాణ మండపం ప్రమాదకర స్థితిలో ఉన్నప్పుడు 2006లో దీన్ని కూల్చేశారు.నేను బాధ్యతలు చేపట్టిన తర్వాత.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించాను.అప్పుడు ఈ పరిస్థితి విని బాధ కలిగింది. దీంతో ప్రత్యేక దృష్టి సారించాను. ఆ తర్వాత వివిధ కారణాలతో.. పిల్లర్లు ఊగిసలాడుతూ ఉన్న ఈ వెయ్యిస్తంభాల గుడి.. 40 ఏళ్ల క్రితం పూర్తిగా శిథిలమైంది. ఆ తర్వాత 2006 నుంచి దీన్ని పునరుద్ధరణ ప్రక్రియ ప్రారంభమైనా.. అది నత్త నడకన సాగింది.వాస్తవానికి.. వెయ్యిస్తంభాల మండపం పునరుద్ధరణ ఓ చాలెంజింగ్ టాస్క్ గా మారింది.కూలిన స్తంభాలకు మార్కింగ్ చేయడం.. వాటి డాక్యుమెంటేషన్ చేయడం.. అవి ఎక్కడెక్కడ ఉండేవో ఫొటోలు తీసుకోవడం.. ఏ ఎస్ ఐ వారికి ఓ సవాల్ గా మారింది.దీనికితోడు యూపీఏ హయాంలో.. ఏ ఎస్ ఐ కి ఈ ప్రాజెక్టు పునరుద్ధరణ కోసం సరైన నిధులు ఇవ్వలేదు. దీంతో పనులు ఒక అడుగు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కు అన్నట్లు తయారయ్యాయి. మోదీ పగ్గాలు చేపట్టాక ఏ ఎస్ ఐ కి నిధులు వచ్చాయి. పనులు ప్రారంభమయ్యాయి. కానీ 2021 సెప్టెంబర్ తర్వాత ఈ పనులు మరింత వేగవంతమయ్యాయి. తమిళనాడు,ఆంధ్రప్రదేశ్ నుంచి ఆలయ నిర్మాణంలో విశేష అనుభవం ఉన్న కళాకారులను (స్థపతులు) తీసుకురావడం, వారి సహాయంతో.. డాక్యుమెంటేషన్ ఆధారంగా ఈ వేయిస్తంభాల గుడిని పునరుద్ధరణ ప్రక్రియ వేగవంతమైంది.వాళ్లందరికీ మనమంతా రుణపడి ఉండాలి. నంది విగ్రహం జీవం పోసుకున్నట్లుగా లైవ్ లీగా ఉంది. స్థపతులు అనారోగ్య సమస్యలు వచ్చినా,ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. ఈ మహత్కార్యంలో భాగస్వాములై పనిచేశారు. ధ్వంసమైన పిల్లర్ల స్థానంలో.. బ్లాక్ గ్రానైట్ తో అచ్చం పాతవాటిలా ఉండే స్తంభాలను వీరు తయారుచేశారు.మధ్యలో ఉన్న నంది విగ్రహం కూడా విదేశీయుల దురాక్రమణలో ధ్వసంమైతే.. దాన్ని కూడా అక్కడే అందంగా పునరుద్ధరించిన స్థపతులందరికీ హృదయపూర్వక అభినందనలు. 2006 నుంచి 2021 వరకు 50% పనులు పూర్తయితే.. కేవలం ఈ రెండు సంవత్సరాల్లోనే మిగిలిన 50% పనులు పూర్తయ్యాయి. ఈ మహత్కార్యంలో భాగస్వాములైన స్థపతులందరినీ ఈ సందర్భంగా ఇంతకుముందే సన్మానించుకున్నాం. వారితోపాటుగా ఈ స్తంభాల డాక్యుమెంటేషన్, మార్కింగ్‌లో కీలకంగా వ్యవహరించిన ఏ ఎస్ ఐ ఉద్యోగులను సన్మానించుకున్నాం. పని దాదాపుగా పూర్తయింది.. మిగిలిన చిన్నాచితకా పనులను కూడా త్వరలోనే పూర్తిచేస్తాం. ఇవాళ శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు అంకితం చేయాలనే ఉద్దేశంతో.. ఇవాళ కార్యక్రమం పెట్టుకున్నాం. మహాశివుని ఆశీస్సులతో భారతదేశం త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరిస్తుందనే విశ్వాసం నాకుంది. మోదీ నాయకత్వంలో.. భారతదేశం అన్ని రంగాల్లో ముందుకెళ్లేందుకు.. శివుని ఆశీస్సులు మనపై ఉంటాయనే నమ్మకం నాకుంది. మరోసారి అందరికీ శివరాత్రి శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో.. తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్,ఎంపీ పసునూరి దయాకర్,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ప్రొఫెసర్ పాండురంగారావు,బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి, ఏ ఎస్ ఐ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**-మెట్టుగుట్టలో పారిశుద్ధ కార్మికుల సేవలు ఆమోగం**

**-పండ్లు,వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన మడికొండ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్**


తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో పారిశుద్ధ కార్మికుల సేవలు ఆమోగం. శుక్రవారం మడికొండలోని మెట్టుగుట్ట శ్రీ రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడం జరిగింది అందులో భాగంగానే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సానిటరి ఇన్స్పెక్టర్ సురేందర్ అద్వర్యంలో సానిటరీ సూపర్ వైజర్ పసునూరి భాస్కర్,సానిటరీ జమిందార్ బొడ్డు మల్లయ్య లు ఉదయం నుంచి సాయంత్రం వరకు మూడు దఫాలుగా 50 మంది సిబ్బందితో మెట్టు గుట్ట పరిసర ప్రాంతాలలో,ఆలయంలో ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యానికిలోను కాకుండా వాడి పడేసిన వ్యర్థలను ఎప్పటికప్పుడు తొలిగిస్తూ ఆలయ ప్రాంగణాన్నీ పరిశుభ్రంగా ఉంచుతూ భక్తులకు సేవలు అందించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న మడికొండ పోలీస్ స్టేషన్ కు చెందిన



హెడ్ కానిస్టేబుల్ గుండబత్తిన జయరాజ్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరియైన సమాచారం అందజేస్తూ ఆలయానికి వచ్చే భక్తులకు, గుడిలో సేవలు చేసే పారిశుద్ధ్య కార్మికులకు, వాలంటరీస్ కి పండ్లు,వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి మహాశివరాత్రి పర్వదినాన తన వంతుగా సేవ దృక్పథాన్ని చాటారు.

## భారత్‌కు జపాన్ సహజ భాగస్వామి



తరంగాలు-టోక్యో:

ప్రగతి పథంలో జపాన్‌ను సహజ భాగస్వామిగా భారత్ చూస్తుందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతల విషయంలో ఇరు దేశాలు కలిసికట్టుగా ముందుకెళ్తున్నాయని పేర్కొన్నారు. టోక్యోలో గురువారం 16వ భారత్-జపాన్ విదేశీ వ్యవహారాల మంత్రుల వ్యూహాత్మక సమావేశంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. రక్షణ, భద్రత రంగాల్లో ఇరు దేశాలు ఇప్పటికే మంచి పురోగతి సాధించాయని పేర్కొన్నారు. 2023ను భారత్, జపాన్ సంబంధాల్లో చరిత్రాత్మక సంవత్సరంగా అభివర్ణించారు. జపాన్ విదేశాంగ మంత్రి కమికవా యోకోతో భేటీలో తాను ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. మరోవైపు- టోక్యోలో తొలి రైసీనా రౌండ్‌టేబుల్ సమావేశంలో జైశంకర్ ప్రసంగిస్తూ.. ప్రస్తుతం ప్రపంచం బలమైన సరఫరా గొలుసులను నిర్మించుకుంటూ, పారదర్శక డిజిటల్ లావాదేవీలు జరుపుతూ పునఃప్రపంచీకరణ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ తరుణంలో భారత్, జపాన్ మధ్య మైత్రి మరింత బలోపేతమవడం సహజమేనని పేర్కొన్నారు. సమకాలీన అవసరాలకు తగినట్టుగా ఐక్యరాజ్య సమితిలో సంస్కరణలు చేపట్టడం అత్యావశ్యకమని.. ఆ దిశగా దిల్లీ, టోక్యో ఐక్యంగా కృషి చేస్తున్నాయని చెప్పారు.

## ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ తిరునగరు భార్గవ్



తరంగాలు మిర్యలగూడ ప్రతినిధి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ పరమ శివుని కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ దంపతులు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# ఉత్తమ వివో ఏ మంజులలకు ఘన సన్మానం



తరంగాలు/ఐనవోలు:

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని పంతిని గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్నేహ స్వశక్తి మహిళా సంఘం సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత శ్రీరామ్ గ్రామైక్య సంఘం వివోఏ కోదాటి మంజులకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. మహిళలందరూ పరస్పరం స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వర్ధన్నపేట సెర్ప్ సిసి గోలి కొమరయ్య, సాయిరాం గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు బండి లక్ష్మీ, భవాని, స్నేహ, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు నస్కూరి దీపిక, జన్ను సంతోష్ మాత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ జలేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు

-ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాయినికి ఘన సన్మానం

-భక్తులందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన నాయిని




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జలేశ్వర ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలను నిర్వహించారు. శుక్రవారం హన్మకొండ కాకాజీ కాలనీలోని శ్రీ జలేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన మహా శివరాత్రి ఉత్సవాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే జలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని, స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్,వరంగల్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు తోట పవన్ లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ శాలువాతో సత్కరించడం జరిగింది.అదేవిధంగా నృత్య కళాకారులకు భహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు, భక్తులందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జలేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్థానాన్ని హామి ఇచ్చారు. భక్తులు,ఇతర నాయకులు అందరూ తమవంతుగా సహాయం అందించి ఆలయ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. అనంతరం ఆలయ అభివృద్ధికోసం సిరి హాస్పిటల్ డా.మానస రెడ్డి కార్తిక్ రెడ్డి తోపాటు మరి కొంత మంది విరాళం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీఅధ్యక్షులు మట్ట శ్రీనివాస్ రెడ్డి,ప్రచార కార్యదర్శి చీకటి రాజు, సెక్రెటరీ రత్న లక్ష్మీ,కాంగ్రెస్ నాయకులు శ్రీరామోజు సోమేశ్వర్ రావు, కమిటీ మెంబర్ బొల్లోజు పరమేశ్వర్, గుజ్జులు నర్సయ్య సతీమణి రాజ్యలక్ష్మి,బొట్లు రమేష్,మచ్చ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న చల్లా దంపతులు





తరంగాలు/సంగెం:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సంగెం మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి వారిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆ పరమశివుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతషాలతో ఉండాలని కోరారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సొసైటీ చైర్మన్లు,బి .ఆర్.ఎస్.నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నమ్మిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చాలి

- ప్రజాపాలన మీద దృష్టి సారించాలి కానీ పార్టీ ఫిరాయింపుల మీద కాదు

-కార్యకర్తలకు అండగా ఉంటాం,అధైర్య పడకూడదు

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..





తరంగాలు/పరకాల:

పరకాల పట్టణం నందు మహా శివరాత్రి సందర్భంగా శ్రీ కుంకుమేశ్వర స్వామి వారి ఆలయంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముందుగా పరకాల ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బి.ఆర్.యస్.నాయకులను ఇబ్బంది గురిచేస్తూ,పార్టీలు మారాలని ప్రబోలకు గురిచేస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ వారు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని,కానీ అది పక్కన పెట్టి పార్టీ ఫిరాయింపుల మీద దృష్టి సారించారని,ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మీద ఇప్పటికే వ్యతిరేకత మొదలైందని అన్నారు.బి.ఆర్.యస్.కార్యకర్తలు ఎవరు అధైర్య పడకూడదని ప్రతి కార్యకర్తను ఏ కష్టం కలిగిన అండగా ఉంటామని అన్నారు.బి.ఆర్.యస్. పార్టీ నుండి వెళ్లిన వారితో ఎలాంటి నష్టంలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగంకు ఇంకా రైతుబంధు ఇవ్వని దుస్థితి ఏర్పడిందని,బి.ఆర్.యస్.ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ఉండేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బి.ఆర్.యస్.పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో పండ్ల పంపిణీ




తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా వరంగల్ స్టేషన్ రోడ్డు లో గల ఆకారపు వారి కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు ఉపవాసం ఉన్న శివ భక్తులకు ఐదు రకాల ఖర్జూర , బత్తాయి , అంగూర , ద్రాక్ష , అరటి పండ్లు సుమారు 500 మంది భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , దిలీప్ , సాయి కృష్ణ , క్రాంతి , ముఖేష్ , కార్తీక్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ పాల్గొన్నారు.

# శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పణ

-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు.





తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయానికి జరిగే శివరాత్రి వేడుకలకు శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు హాజరైనారు.శివపార్వతుల కల్యాణోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులకు ఆలయ,పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకుని వారు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి అభిషేకం చేయించగా అనంతరం శివపార్వతులకు ఎమ్మెల్యే దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం ఆలయ మండపంలో ఎమ్మెల్యే రేవూరి పకాశ్ రెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించి శ్రీ భవానీ సమేత కుంకుమేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించి స్వామివారి తీర్థ ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఓకే రోజు రెండు ప్రధానమైన ఉత్సవాలకు రావడం అవి మహిళా దినోత్సవం,శివరాత్రి పర్వదినం అని, ఈ సందర్భంగా మహిళా మణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అలాగే అన్ని వర్గాల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజించబడతారని అన్నారు. శివరాత్రి సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంగా జీవించేలా శివపార్వతుల ఆశీస్సులు దీవెనలు ఉండాలని అన్నారు. ఎమ్మెల్యేగా తాను శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో శివపార్వతులకు పట్టు వస్త్రాల సమర్పించడం మా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు

## మృతిరాలి కుటుంబానికి పరామర్శ ఆర్థిక సహాయం

-50 కిలోల బియ్యం తో పాటు 3 వేల రూపాయలు అందజేసిన..

-పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ...



తరంగాలు/వర్ధన్నపేట

:వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బూర ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది . విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతురాలి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి శ్రీ ఉపాసి రాంభాయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం తో పాటు 3 వేల రూపాయలు పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో తాల్లపెల్లి యాదగిరి, టి.రాజేంద్ర ప్రసాద్, ముప్పిడి.రమేష్, బూర భాస్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## పగ, ప్రతీకారాన్ని తిరస్కరించండి - బైడెన్



తరంగాలు-వాషింగ్టన్: రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ముందున్న డొనాల్డ్ ట్రంప్ దేశానికి చాలా ప్రమాదకరమని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. పగ, ప్రతీకారంతో బరిలోకి దిగుతున్న ఆయన్ను రాబోయే ఎన్నికల్లో తిరస్కరించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఉభయ సభలనుద్దేశించి ఏటా చేసే 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగంలో గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఈ వార్షిక సమావేశంలో అధ్యక్షుడు తమ ప్రభుత్వ విధానాలు, ప్రాథమ్యాలు, భవిష్యత్ కార్యాచరణను ప్రజల ముందు ఉంచుతారు. కానీ, రెండోసారి అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న బైడెన్ తాజాగా ఈ వేదికను తన అభ్యర్థిత్వాన్ని బలపర్చుకోవడం కోసం ఉపయోగించుకున్నారు. "జీవితం నాకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని స్వీకరించడం నేర్పింది. నిజాయతీ, మర్యాద, గౌరవం, సమానత్వం.. అమెరికాను నిర్వచించిన ఈ విలువలపైనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంది. అందరినీ గౌరవించాలి. అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. ద్వేషానికి ఎక్కడా తావివ్వొద్దు. కానీ, ఇప్పుడు కొంత మంది పగ, ప్రతీకారంతో కూడిన అమెరికాను చూస్తున్నారు" అంటూ పరోక్షంగా ట్రంప్‌పై బైడెన్ విరుచుకుపడ్డారు. తయారీ, మౌలిక వసతుల రంగంలో తన హయాంలో జరిగిన అభివృద్ధిని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌కు మరింత సాయం అందించేందుకు సహకరించాలని కాంగ్రెస్‌ను కోరారు. ఔషధ ధరలను తగ్గించటం, కఠిన వలస విధానాల రూపకల్పనపై కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కరోనా విజృంభిస్తుండడం, ఆర్థిక వృద్ధి క్షీణిస్తున్న సమయంలో 2021లో తాను అధికారంలోకి వచ్చానని బైడెన్ గుర్తు చేశారు.

## పార్లమెంటులో కూడా కేజ్రీవాల్ గళం

### -ప్రచారాన్ని ప్రారంభించిన ఆప్

తరంగాలు-న్యూఢిల్లీ,: రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారాన్ని షురూ చేసింది. 'సంసద్ మే బీ కేజ్రీవాల్, తో ఢిల్లీ హోగీ ఔర్ ఖుష్ హాల్' నినాదంతో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని 'చీపురు' పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. 4:3 ఫార్ములా సీట్ల షేరింగ్‌తో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఢిల్లీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆప్ గతంలో ప్రకటించింది. ఢిల్లీలో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఇతర పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో ప్రచారాన్ని ప్రారంభించారు. 'నా కుటుంబ సభ్యులైన ఢిల్లీ ప్రజలకు సేవ చేసేందుకు నేను అన్ని ప్రయత్నాలు చేశాను. మా నినాదం 'సంసద్ మే బీ కేజ్రీవాల్, తో ఢిల్లీ హోగీ ఔర్ ఖుష్ హాల్' (పార్లమెంట్‌లో కేజ్రీవాల్‌తో ఢిల్లీ మరింత అభివృద్ధి)' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆప్ ఇప్పటికే నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ స్థానాలకు ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తోంది. మిగిలిన మూడు స్థానాల్లో అంటే నార్త్ ఈస్ట్, చాందినీ చౌక్, నార్త్ వెస్ట్ (ఎస్సీ రిజర్వ్‌డ్) సెగ్మెంట్‌లలో అభ్యర్థులను నిలబెడుతోంది.



## కోర్టు ఆదేశాలను ఎస్‌బిఐ పాటించాల్సిందే



తరంగాలు-న్యూఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలను ఎస్‌బిఐ పాటించాల్సిందేనని సిపిఎం డిమాండ్ చేసింది. పార్టీ పొలిట్‌బ్యూరో గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేస్తూ, మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి ఎన్నికలు అయ్యేదాకా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించకుండా నాన్చాలని ఎస్‌బిఐ చూస్తోందని, దీనికి వ్యతిరేకంగా ఎస్‌బిఐల ఎదుట నిరసనలు తెలపాలని పొలిట్‌బ్యూరో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెబుతూ, ఆ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటినీ మార్చి 6లోగా ఎన్నికల కమిషన్‌కు అందచేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ విఫలమైంది. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్‌బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసింది. ఆ వివరాలను వెల్లడించడానికి బదులు ఎస్‌బిఐ, గడువు ముగుస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించింది. జూన్ 30కల్లా మొత్తంగా కోరిన సమాచారమంతా అందచేస్తామని తెలిపింది. అంటే ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా వుండేందుకు పన్నాగం పన్నినట్టు స్పష్టమవుతోందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. తన కార్యకలాపాలన్నింటినీ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్ది రోజుల్లో పొందుపరిచి ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఒత్తిళ్ళ కారణంగానే ఎస్‌బిఐ సహించరాని ఈ వైఖరి తీసుకుని వుండవచ్చని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్‌బిఐ అందచేసేలా సుప్రీం కోర్టు చర్యలు తీసుకోవాలని కోరింద్.

## పార్టీ మారుతారంటూ పుకార్లు

### -కెసిఆర్‌ను కలిసి చర్చించిన మల్లారెడ్డి

తరంగాలు-హైదరాబాద్, తాను పార్టీ మారుతున్నాని వస్తున్న వార్తల్లో నిజం లేదని మాజీ మంత్రి మల్లారెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పష్టం చేశారు. సిఎం సలహాదారును కలవడంతో పుకార్లు పుట్టించారని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మల్లారెడ్డి భేటీ అయ్యారు. వీరి భేటీలో కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ మార్పు అంశం, మల్కాజిగిరి టికెట్ కేటాయింపు, రాజశేఖర్ రెడ్డి కాలేజీ భవనాల కూల్చివేత సహా పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. వాస్తవానికి గత కొద్ది రోజులుగా మల్లారెడ్డి పార్టీ మారుతారని, కాంగ్రెస్‌లోకి వెళ్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో బీఆర్ఎస్ అధిష్టానం అలర్ట్ అయ్యింది. పార్టీ అధినేత కేసీఆర్.. మల్లారెడ్డికి కబురు పంపారు. దీంతో నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి మల్లారెడ్డి, ఆయన తనయుడు భద్రారెడ్డి వచ్చారు. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మారడంపై ప్రధానంగా చర్చించారట. గురువారం నాడు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో మల్లారెడ్డి భేటీ అవడంపై చర్చించారు. అలాగే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీ భవనాల కూల్చివేతపైనా కేసీఆర్ ఆరా తీశారు. కాగా, తాను పార్టీ మారబోనని కేసీఆర్‌తో తేల్చి చెప్పారు మల్లారెడ్డి. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని, మీవెంటే నడుస్తానని కేసీఆర్ కు మల్లారెడ్డి స్పష్టం చేశారట. అలాగే తమ కుటుంబానికి మల్కాజిగిరి ఎంపీ సీటు వద్దని చెప్పారట. ఈ సీటును మెరెవరికైనా ఇవ్వాలని కేసీఆర్‌కు సూచించారట మల్లారెడ్డి. అయితే, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మల్లారెడ్డి కుమారుడు బరిలోకి దిగుతారని జోరుగా ప్రచారం జరిగింది.



## చదువుమీద పెట్టేది ఖర్చు కాదు పెట్టుబడి

-అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి
-దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇండ్లు
-ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా చర్యలు
-ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలు
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారన్నారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని ఆయన వ్యాఖ్యానించారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు విడి విడిగా ఉండేవని, దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చెరిపేయాలనుకుంటున్నామని, పైలట్



ప్రాజెక్టుగా కొడంగల్ లో శంకుస్థాపన చేసామన్నారు. అంతేకాకుండా..'చదువుమీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి.. చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చాయి. లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును ఆమోదించింది జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమారి. తెలంగాణ రాష్ట్రమంతా మీరా కుమారిని ఎప్పుడూ గుర్తుచేసుకుంటుంది. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. ఒకసారి దొరల చేతిలో ఉంటే.. ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుంది. దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా ఇవాళ అసెంబ్లీలో గడ్డం ప్రసాద్ గారిని అధ్యక్షా అని పిలవాల్సిందే.

## మహిళా దినోత్సవ ఘనత

-రాజ్యసభకు సుధామూర్తి
-నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము
-శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



తరంగాలు న్యూఢిల్లీ :ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధామూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సుధామూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక సేవలో సుధామూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనం అని కొనియాడారు. ఎగువ సభకు నామినేట్ అయిన సుధామూర్తికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి కోటాలో ఆమె పెద్ద సభలో అడుగు పెట్టబోతున్నారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా మూర్తి చేసిన కృషి అపారమైనదని ప్రధాని మోదీ కొనియాడారు. మన దేశం విధిని రూపొందించడంలో మహిళల శక్తి, సామర్థ్యాన్ని ఉదాహరణగా చూపుతుందన్నారు. ఆమెకు ఫలవంతమైన పార్లమెంటు పదవీకాలం కావాలని ఆకాంక్షించారు ప్రధాని మోదీ. ఒక ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన సుధామూర్తి ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఆమె భర్త ఎన్ఆర్ నారాయణ మూర్తి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు. సుధా మూర్తి రచయిత, దాతృత్వాన్ని నమ్ముతారు. 2006లో ఆమె చేసిన సామాజిక సేవకు గానూ ప్రభుత్వం భారతదేశపు నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీని అందుకున్నారు. 2023లో ఆమెకు భారతదేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ భూషణ్ కూడా లభించింది.

## శివనామంతో మార్మోగిన శ్రీశైలం


-భారీగా తరలివచ్చిన శివభక్తులు
-స్వామిదర్శనం కోసం నిండిన క్యూలైన్లు
-వేకువజామునే పాతాళగంగలో పుణ్యస్నానాలు



తరంగాలు-నంద్యాల,: శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైలం ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. దైవ దర్శనాని కి సుమారు 6గంటల సమయం పడుతోంది. శివనామస్మరణతో శ్రీశైలం ఆలయం మార్మోగుతోంది. భక్తుల తో ఆలయ క్యూలైన్లుకిక్కిరిసి పోయాయి. శివస్వాములతో ప్రత్యేక క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులు వేకువ జామున నుంచి పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకుంటున్నారు. కాగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లు నందివాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. సాయంత్రం నందివాహనంపై స్వామిఅమ్మవార్ల ఆలయ ప్రదక్షిణ, స్వామి అమ్మవార్లకు ప్రభోత్సవం నిర్వహించనున్నారు. రాత్రి పదిగంటలకు ఆలయంలో నవనందుల పాగాళంకరణ అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలి రానున్నారు. దీని కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు. 9న రథోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి. 10న ధ్వజావరోహణం..11న అశ్వవాహనసేవ, పుష్పోత్సవం, శయనోత్సవం కార్యక్రమాలతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. కాగా మహానంది, యాగంటి, ఓంకారం, కాల్వబుగ్గ క్షేత్రాల్లో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు జరుగుతున్నాయి. స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శివరాత్రి కారణంగా దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు.

## ఆ ముగ్గురిలో ఎవరికి వేసినా బిజెపికి వేసినట్లే

-మరోమారు మోసపోతారు జాగ్రత్త
-కాంగ్రెస్ శ్రేణులకు షర్మిల హెచ్చరిక



తరంగాలు-అమరావతి, జగన్,చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఈ మూడు పార్టీలకు ఎవరు ఓటు వేసినా బీజేపీకి వేసినట్టేనని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి బీజేపీ, పాలక, ప్రతిపక్షం చేసిన మోసాలను వివరించాలని సూచించారు. వీరి కారణంగానే ఏపి మోసపోయిందని, ప్రత్యేకహోదాను కోల్పోయిందని అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఉద్యమించాలని నిర్ణయించిందని, ప్రత్యేక హోదా ఉద్యమం బుజాన వేసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గొర్రెల్లాగా ఉండొద్దని సింహాల్లా బయటకు రావాలని పిలుపిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు, సీఎం జగన్‌ను నమ్ముకుని పదేళ్లుగా గొర్రెల్లాగా ఉన్నామని, ఇక నుంచి అయినా సింహాల్లాగా గర్జించాలని సూచించారు. ప్రత్యేక హోదా కోసం మనం సింహాల్లా పోరాడి సాధించుకోవాలని.. అవసరమైతే లాక్కోవాలని షర్మిల అన్నారు. ఏపీ రాష్ట్రానికి నరేంద్రమోదీ ఏం చేశారని పవన్ కల్యాణ్.. ప్రధాని మోదీ అంటే గౌరవం అని అంటున్నారని, మోదీ డీఫాల్టర్ కాదా? ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా లేదని.. పోలవరం.. విభజన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి వైఎస్ హయంలో 54 ప్రాజెక్టులు ప్రారంభించారని.. ఇప్పుడు అధికారంలో ఉన్న జగన్ ప్రాజెక్టులను నీరుగార్చారని విమర్శించారు. ఇచ్చిన మాటను జగన్ మడత పెట్టారని.. ఆయన వైఎస్ వారసుడా? అంటూ ఎద్దేవా చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం పోరాడేవాళ్లు లేరు కాబట్టే తాను ఏపీ ప్రజల కోసం వచ్చానని షర్మిల అన్నారు. రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్య లు చేసుకుంటున్నారని, ప్రత్యేక హోదా సాధించలేకపోతే ఏపీకి భవిష్యత్తు లేదంటూ భావోద్వేగానికి గురయ్యారు. బీజేపీ, పాలక, ప్రతిపక్షం మోసం చూస్తుంటే తనకే బాధగా ఉందన్నారు. ప్రత్యేక హాళదా కోసం కాంగ్రెస్ పార్టీగా డిక్లరేషన్ ఇచ్చామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోనే సాధ్యమని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.

## ఫ్యూచర్ జనరలీ నుంచి మహిళల కోసం ప్రత్యేక ప్లాన్

ముంబయి : ప్రముఖ బీమా కంపెనీ ఫ్యూచర్ జనరలీ ఇండియా మహిళల కోసం ప్రత్యేక వైద్య బీమా పాలసీని ఆవిష్కరించింది. గురువారం ఆ సంస్థ ఎండి, సిఇఒ అనుప్ రవ్ కొత్త పాలసీ 'హెల్త్ పవర్' ప్లాన్‌ను విడుదల చేశారు. ఇది ఇన్‌ఫెర్టిలిటీ ట్రీట్‌మెంట్, అప్పుడే పుట్టిన బిడ్డకు, నర్సింగ్ కేర్, సీనియర్ కేర్ తదితర ఫీచర్లను కలిగి ఉందన్నారు. ఒక మహిళకు అన్ని దశల్లోనూ ఈ పాలసీ ఉపయోగపడుతుందన్నారు. దేశంలో మోటారు బీమా పట్ల 53 శాతం అవగాహన కలిగి ఉంటే.. వైద్య బీమా పట్ల 32 శాతం మహిళలు మాత్రమే అవగాహన కలిగి ఉన్నారన్నారు. వ్యక్తిగతంగా 21 శాతం మంది మహిళలు మాత్రమే వైద్య బీమాను స్వతంత్రంగా ఎంచుకుంటున్నారని తెలిపారు. అందులోనూ 43 శాతం మంది తాము పని చేస్తున్న సంస్థలు, భర్త అందించినవేనని.. మిగిలిన 36 శాతం మంది కుటుంబ సభ్యుల్లో ఎవరైనా చొరవ తీసుకుంటే తప్పా పొందడం లేదన్నారు.

## అందుబాటులోకి ఈ స్మార్ట్ క్లినిక్




హైదరాబాద్ : ఐఐటీ ఢిల్లీకి చెందిన ఫిట్ (ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్), భారత ప్రభుత్వంచే ప్రారంభించబడిన జాతీయ కార్యక్రమమైన ఉన్నత్ భారత్ అభియాన్ సహకారంతో ఐవీడీ ఉత్పత్తుల ప్రముఖ తయారీదారు, లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గ్రామీణ భారతదేశంలో హెల్త్‌కేర్ యాక్సెస్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఉద్దేశించిన విప్లవాత్మక ఈ - స్మార్ట్ క్లినిక్ ప్రాజెక్ట్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మానవ్ తేలి మాట్లాడుతూ.. ఉన్నత్ భారత్ అభియాన్‌తో కలిసి అద్భుతమైన ఈ-స్మార్ట్ క్లినిక్ ప్రాజెక్ట్‌ను పరిచయం చేయడం పట్ల సంతోషిస్తున్నానన్నారు. ప్రజలందరికీ, సమానమైన ఆరోగ్య సంరక్షణ అందించాలనే తమ లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని తాము నమ్ముతున్నామన్నారు. ఐఐటీ ఢిల్లీలోని ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌లో నేషనల్ కోఆర్డినేటర్ విజేంద్ర కుమార్ విజయ్ మాట్లాడుతూ.. లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఉన్నత్ భారత్ అభియాన్ అండ్ ఎఫ్ఐఐటీ మధ్య సహకారం హెల్త్‌కేర్ యాక్సెస్‌ను ప్రజాస్వామ్యీకరించాలనే సామూహిక లక్ష్యంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందన్నారు. సమీప భవిష్యత్తులో భారతదేశ వైద్య మౌలిక సదుపాయాలపై పరివర్తనాత్మక ప్రభావాన్ని తాను అంచనా వేస్తున్నానన్నారు.

### బిజినెస్

# పదేళ్లు.. రూ.20లక్షల కోట్ల సెల్‌ఫోన్ల తయారీ

న్యూఢిల్లీ: గత పదేళ్లలో దేశీయంగా తయారైన సెల్‌ఫోన్ల విలువ దాదాపు రూ.20 లక్షల కోట్లకు చేరిందని పరిశ్రమ సంఘం ఐసీఈఏ (ఇండియన్ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్) తెలిపింది. ఈ సమయంలో దేశంలో మొత్తం 245 కోట్ల సెల్‌ఫోన్లను తయారు/అసెంబ్లింగ్ చేశారని వీటి విలువ రూ.19,45,100 కోట్లని వెల్లడించింది. 250 కోట్ల పరికరాల తయారీ లక్ష్యం కాగా, సమీపానికి చేరినట్లు వివరించింది. 2014-15లో దేశీయంగా సెల్‌ఫోన్ తయారీ పరిశ్రమ రూ18,900 కోట్ల స్థాయిలో ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 2000% అధికమై రూ.4,10,000 కోట్లకు చేరినట్లు తెలిపింది. 3.7 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.307 లక్షల కోట్ల) స్థాయిలోని దేశ జీడీపీ, 2030 కల్లా 7 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.581 లక్షల కోట్ల)కు చేరుతుందనేది తమ అంచనాగా ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మొహింద్రో పేర్కొన్నారు. ఈ వృద్ధిలో డిజిటల్ సెక్టార్‌తో పాటు ఎలక్ట్రానిక్స్-మొబైల్స్ తయారీ కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయని వివరించారు. త్వరలో ఎగుమతులే రూ.5 లక్షల కోట్లకు!: మన దేశం నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు వచ్చే కొన్నేళ్లలో రూ.5 లక్షల కోట్ల సమీపానికి చేరనున్నాయని కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్స్ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో 11 బి.డాలర్ల (సుమారు రూ.91,300 కోట్లు) విలువైన సెల్‌ఫోన్లు ఎగుమతి అయ్యాయని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ.1.2 లక్షల కోట్లకు చేరుతుందనే అంచనా ఉందన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఏడాదికి 50-60 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4,15,000-4,98,000 కోట్ల) విలువైన మొబైల్స్ ఎగుమతి చేసే అవకాశం ఉందని ఫిన్‌టెక్ సమావేశంలో మాట్లాడుతూ మంత్రి పేర్కొన్నారు. 2014-15లో మనదేశం



నుంచి రూ.1556 కోట్ల విలువైన సెల్‌ఫోన్లే ఎగుమతి అయ్యాయని తెలిపారు. అప్పట్లో మనదేశం 98% మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకుంటుండగా, ప్రస్తుతం 99% పరికరాలు ఇక్కడే తయారవుతున్నాయని మంత్రి వెల్లడించారు.

# పబ్లిక్ ఇష్యూకు సాయి లైఫ్‌సైన్సెస్?




హైదరాబాద్: కాంట్రాక్టు పరిశోధన, ఉత్పత్తి (సీడీఎంఓ) విభాగంలో కార్యకలాపాలు సాగిస్తున్న సాయి లైఫ్‌సైన్సెస్ తొలి పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థలో టీపీజీ కేపిటల్ అనే ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) పెట్టుబడుల సంస్థ మూడేళ్ల క్రితం 135 మిలియన్ డాలర్ల (డాలర్ ప్రస్తుత విలువ ప్రకారం సుమారు రూ.1120 కోట్ల) పెట్టుబడి పెట్టింది. దానివల్ల ఈ సంస్థకు సాయి లైఫ్‌సైన్సెస్‌లో 43.3% వాటా లభించింది. ఈ వాటాను విక్రయించాలని టీపీజీ కేపిటల్ కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. దీన్ని సొంతం చేసుకోవటానికి అడ్వెంట్ ఇంటర్నేషనల్, ఒంటారియో పెన్షన్ ప్లాన్, అపాక్స్ పార్టనర్స్, కేకేఆర్, బెయిన్ కేపిటల్.. వంటి పెట్టుబడి సంస్థలు ఆసక్తి చూపాయి. కానీ సంస్థాగత విలువపై ఏకాభిప్రాయం రాకపోవడంతో అడుగు ముందుకు పడలేదని తెలిసింది. దాదాపు 1 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8,300 కోట్ల) సంస్థాగత విలువ ఉండాలని సాయి లైఫ్‌సైన్సెస్ ప్రమోటర్లు, యాజమాన్యం భావిస్తున్నట్లు సమాచారం. అందువల్ల పెట్టుబడి సంస్థలకు వాటా విక్రయించడానికి బదులు ఐపీఓకు వెళ్తే, అధిక సంస్థాగత విలువ లభిస్తుందనే ఉద్దేశంతో ఆ దిశగా సన్నాహాలు మొదలు పెట్టినట్లు ఔషధ పరిశ్రమ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పబ్లిక్ ఇష్యూ వల్ల 'ఆఫర్ ఫర్ సేల్' రూపంలో కొంత వాటా విక్రయించే అవకాశం టీపీజీ కేపిటల్‌కు లభిస్తుంది. దాదాపు ఏడాదిన్నర కాలం తర్వాత స్టాక్‌మార్కెట్లో ఔషధ కంపెనీలపై మదుపరుల్లో ఆసక్తి కనిపిస్తోంది. ఇంతకాలం స్తబ్దుగా ఉన్న ఫార్మా కంపెనీల ఆదాయాలు, లాభాలు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కోలుకునే అవకాశం ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటువంటి సానుకూల పరిస్థితుల్లో ఫార్మా కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వెళ్తే మేలు జరుగుతుందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. అందువల్లే పబ్లిక్ ఇష్యూకు వెళ్లడాన్ని సాయి లైఫ్ సైన్సెస్ యాజమాన్యం పరిశీలిస్తున్నట్లు వివరిస్తున్నారు.

---

### స్పోర్ట్స్

# సచిన్ రికార్డుని.. జైస్వాల్ ఒక్క సిరీస్‌లో బద్దలు కొట్టాడు?

.ఈ మధ్యకాలంలో ఇంగ్లాండ్ జట్టు సాంప్రదాయమైన టెస్ట్ క్రికెట్లో కొత్త ఆట తీరుని పరిచయం చేసింది అన్న విషయం తెలిసిందే. అందరిలా నెమ్మదిగా ఆడితే ఏం వస్తుంది కిక్కు.. ఎటాకింగ్ గేమ్ తో ప్రత్యర్థి పై ఒత్తిడి పెంచితేనే అసలైన కిక్కు అని బజ్ బాల్ అనే కొత్త పద్ధతిని అవలంబిస్తుంది. అయితే కొన్ని కొన్ని సార్లు విఫలమై విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ.. ఇలాంటి ఆట తీరును మాత్రం మానుకోవడం లేదు అని చెప్పాలి. అయితే ప్రస్తుతం భారత పర్యటనకు వచ్చిన ఇంగ్లాండ్ జట్టు టీమ్ ఇండియాతో టెస్ట్ సిరీస్ ఆడుతుంది. ఇక ఈ టెస్ట్ సిరీస్ లో కూడా బజ్ బాల్ ఆట తీరని కనబరిస్తుంది అని చెప్పాలి.ఇలాంటి సమయంలో ఇంగ్లాండ్ బజ్ బాల్ కి భారీ షాక్ ఇచ్చాడు అటు టీమిండియా లో ఛాన్స్ దక్కించుకున్న ఓ కుర్రాడు. బజ్ బాల్ కాదు తన అటతీరు అంతకుమించి ఉంటుంది అని నిరూపించుకున్నాడు. ఏకంగా టెస్ట్ ఫార్మాట్లో టి20, వన్డే తరహా ఆట తీరుతో సంచలనమే సృష్టిస్తున్నాడు అని చెప్పాలి. అలోకగా సెంచరీలు డబుల్ సెంచరీలు చేసేస్తున్నాడు. అంతేకాదు




ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ కెరియర్ కాలం మొత్తంలో టెస్ట్ ఫార్మాట్లో సాధించిన సిక్సర్ లను ఇక జైస్వాల్ ఒక్క మ్యాచ్ లోనే.. లేదంటే ఒక సిరీస్లోనే సాధిస్తూ ఉండడం చూస్తూ ఉన్నాడు. దీంతో ఇండియన్ క్రికెట్లో మాత్రమే కాదు వరల్డ్ క్రికెట్లో కూడా ఈ కుర్రాడు ఆ టాక్ ఆఫ్ దిక్రికెట్ గా మారిపోయాడు అని చెప్పాలి. అయితే ఇక ఇప్పుడు ఇంగ్లాండ్ తో ధర్మశాల వేదికగా జరుగుతున్న చివరి టెస్టులో కూడా హాఫ్ సెంచరీతో చెలరేగిపోయాడు. 58 బంతుల్లోనే 57 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే ఏకంగా భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ రికార్డ్ నే బద్దలు కొట్టేసాడు. పాతికేళ్లు కూడా నిండని ఈ కుర్రాడు సచిన్ రెండు దశాబ్దాల కెరియర్ కాలంలో సాధించిన సిక్సర్ల రికార్డును ఒకే సిరీస్లో బద్దలు కొట్టేసాడు. ఒకే ప్రత్యర్థి పై అత్యధిక సిక్సర్లు (26) కొట్టిన ప్లేయర్గా నిలిచాడు. అంతకుముందు ఆస్ట్రేలియా పై 74 ఇన్నింగ్స్ లో సచిన్ 25 సిక్సర్లు బాదాడు. ఇదే టాప్ లో ఉంది. ఇక ఇప్పుడు జైస్వాల్ రికార్డును బద్దలు కొట్టాడు. అతనికి రికార్డులు దాసోహం అవుతున్న తీరు చూస్తే టీమ్ ఇండియాకు అతను మరో కోహ్లీ కావడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## క్యాచ్లు పట్టడం లోను రోహిత్ తోపే?

హిట్ మ్యాన్.. ఈ బిరుదును భారత క్రికెట్ ప్రేక్షకులు ఎవరికి ఇచ్చారో మీకు తెలిసే ఉంటుంది. ఇంకెవరు ప్రస్తుతం భారత జట్టుకు కెప్టెన్ గా కొనసాగుతున్న రోహిత్ శర్మకు. ఇక రోహిత్ శర్మకు హిట్మ్యాన్ అనే పేరు ఊరికే రాలేదు. అతని బ్యాటింగ్ విధ్వంసం చూసి ఇలాంటి బిరుదును కట్టబెట్టేశారు ప్రేక్షకులు. అయితే బ్యాటింగ్లో ఒక్కసారి రోహిత్ శర్మ కుదురుకున్నాడు అంటే ఎంత ప్రమాదకరంగా మారిపోతాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందరిలా వికెట్ల మధ్య పరుగులు పెట్టడం కాదు.. ఏకంగా బంతిని బౌండరీకి తరలించడమే లక్ష్యంగా పెట్టుకుంటాడు ఈ సీనియర్ ప్లేయర్. సిక్సర్లు ఫోర్లతో చెలరేగిపోతూ ఉంటాడు అని చెప్పాలి. ఇక రోహిత్ విధ్వంసం సృష్టించాడు అంటే స్కోరుబోర్డు సైతం పరుగులు పెట్టి అలసిపోతూ ఉంటుంది. అంతలా అదరగొడుతూ ఉంటాడు. మంచినీళ్లు తాగినంత ఈజీగా సెంచరీలు చేస్తూ ఎంతో అలవోకగా డబుల్ సెంచరీలు బాధేస్తూ ఇప్పటికే తనకు తిరుగులేదు అని నిరూపించుకున్నాడు ఈ ఆటగాడు. అయితే బ్యాటింగ్లో రోహిత్ ఎంత విధ్వంసం సృష్టిస్తాడో అన్న విషయం అందరికీ తెలుసు. అయితే ఫీల్డింగ్ లో కూడా రోహిత్ శర్మ తోపే అన్న విషయం ఇటీవల తెర మీదికి వచ్చింది. మరీ ముఖ్యంగా క్యాచ్లు పట్టడంలో రోహిత్ శర్మ ఒక అరుదైన రికార్డును ఇటీవలే ఖాతాలు వేసుకున్నాడు. ధర్మశాల వేదికగా జరుగుతున్న చివరి టెస్ట్ మ్యాచ్లో ఈ ఘనత రోహిత్ ఖాతాలో చేరిపోయింది. ఇలా ఇప్పటివరకు బ్యాటింగ్లో రికార్డులు నెలకొల్పిన రోహిత్ శర్మ.. ఫీల్డింగ్ లో కూడా సరికొత్త ఘనత సాధించాడు. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో వుడ్ ఇచ్చిన క్యాచ్ ని పట్టడంతో కొత్త రికార్డు రోహిత్ ఖాతాలో చేరిపోయింది. మూడు ఫార్మాట్లలో కనీసం 60 లేదా అంతకుమించి క్యాచ్లు పట్టిన ఏకైక క్రికెటర్ గా నిలిచాడు రోహిత్ శర్మ. ఇప్పటివరకు వన్డే ఫార్మాట్లో 93 క్యాచ్లు పట్టిన రోహిత్ టీ20 ఫార్మాట్లో 60 క్యాచ్ లు అందుకున్న రోహిత్ శర్మ ఇక ఇటీవల చివరి టెస్టులో వుడ్ క్యాచ్ అందుకోవడం ద్వారా టెస్ట్ ఫార్మాట్లోను 60 క్యాచ్ లు అందుకున్న ప్లేయర్గా నిలిచాడు.




# రాజకీయాల్లోకి షమి?

సాధారణంగా క్రికెట్లో ఎంత దిగ్గజ ఆటగాడు అయినా సరే ఏదో ఒక సమయంలో ఆటకి రిటర్మెంట్ ప్రకటించాల్సిందే. వీడ్కోలు పలకడం ఇష్టం లేకపోయినప్పటికీ అటు రిటైర్మెంట్ ప్రకటించడం లాంటివి చేస్తూ ఉంటారు.అయితే ఇలా రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కూడా ఆటకు ఏదో విధంగా దగ్గరగా ఉండడానికే ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే కొంతమంది కోచ్ లుగా మారిపోతూ ఉంటే.. ఇంకొంతమంది కామెంటేటర్ గా మారిపోయి.. తమ గాత్రంతో క్రికెట్ మ్యాచ్లను ఉత్కంఠ గా మార్చేస్తూ ఉంటారు అని చెప్పాలి. కానీ ఈ మధ్య కాలంలో మాత్రం టీమిండియా క్రికెటర్లు వీడ్కోలు తర్వాత సంచలన నిర్ణయం తీసుకుంటున్నారు. రిటైర్మెంట్ ప్రకటించిన వెంటనే క్రికెట్ కు ఎక్కడ సంబంధం లేని పాలిటిక్స్ వైపు అడుగులు వేస్తూ ఉన్నారు అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పటికే టీమిండియా మాజీ ఆటగాడు గౌతమ్ గంభీర్బిజెపి తరపున పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసి విజయం కూడా సాధించారు. దాదాపు 5 సంవత్సరాల పాటు పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు సేవ చేశారు అని చెప్పాలి. ఇక ఇప్పుడు యువరాజ్ సింగ్ కూడా రాజకీయాల్లో అడుగుపెట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. అయితే ఇక ఇప్పుడు మరో టీమిండియా స్టార్ క్రికెటర్ కు సంబంధించిన వార్త వైరల్ గా మారిపోయింది. ప్రస్తుతం గాయం నుంచి కోలుకుంటున్న టీమిండియా స్టార్ క్రికెటర్ మహమ్మద్ షమీ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది అన్నది తెలుస్తుంది. ఈ మేరకు బిజెపి ఇందుకోసం మాస్టర్ ప్లాన్ వేసింది అంటూ ఒక వార్త వైరల్ గా మారిపోయింది. ఇప్పటికే బీజేపీ ఇందుకు సంబంధించిన ప్రయత్నాలను కూడా మొదలుపెట్టిందట. రానున్న లోక్ సభ ఎన్నికల్లో బెంగాల్లోనే బషీర్ హాట్ నియోజక వర్గం నుంచి బౌలర్ షమీని బరిలోకి దింపాలని కమలదళం భావిస్తుందట




ఇప్పటికే బీజేపీ ప్రతిపాదన పంపినట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రతిపాదన పై అటు షమి ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాడు అన్నది కూడా హాట్ టాపిక్ గా మారింది.



# నాగసాధువులా తమన్నా

ఓటీటీ చిత్రం 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ అయిన 'ఓదెల 2'చిత్రం ఇటీవలే కాశీలో గ్రాండ్‌గా ప్రారంభమైంది. అశోక్ తేజ దర్శకత్వంలో సంపత్ నంది క్రియేటర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి మధు హై బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఈ చిత్రంలో శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాత్ర కోసం తమన్నా కంప్లీట్‌గా ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. నాగ సాధువులా వేషం ధరించి.. ఒక దండము, మరో చేతిలో ఢమరుకం, నుదుటిపై పసుపు బొట్టు, దానిపై కుంకుమ బిందువుతో శివశక్తిగా అద్భుతం అనేలా తమన్నా దర్శనమిస్తోంది. కాశీ ఘాట్‌లపై నడుస్తూ, ఆమె కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపిస్తున్నారు. తమన్నా విషయంలో ఇది అన్ బిలివబుల్ మేకోవర్ అనే చెప్పుకోవాలి. ఈ ఏజ్ హీరోయిన్లలో ఏ హీరోయిన్ కూడా ఇలా కనిపించింది లేదు. ఈ ఫస్ట్‌లుక్ అందరినీ ఆకట్టుకుంటూ.. శివరాత్రికి ఇది పర్ఫెక్ట్ ట్రీట్ అనేలా ఉంది. ఓదెల 2 గ్రామం చుట్టూ కేంద్రీకృతమై, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్ట శక్తుల నుండి ఎలా రక్షిస్తాడనే అంశాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్య తారాగణం. ÷ఎఈఛీ సినిమాలో టాప్ క్లాస్ ఉండబోతున్నాయని, 'ఓదెల 2' కోసం ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేయబోతున్నారని మేకర్స్ తెలుపుతున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే ఈ సినిమా నేషనల్ వైడ్‌గా విడుదల కానుందని మేకర్స్ తెలియజేశారు. కాగా.. సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పని చేస్తుండగా, కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# మా నాన్నకు సినిమాలంటే అంత ఇష్టం

బాలీవుడ్ నటి జాన్వీకపూర్ హిందీ, తెలుగు చిత్ర పరిశ్రమలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆమె తండ్రి బోనీకపూర్‌కు సినిమాలపై ఉన్న ఇష్టాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన అజయ్ దేవగణ్ 'మైదాన్' సినిమా ట్రైలర్‌ను పోస్ట్ చేశారు. " 'మైదాన్' సినిమా కోసం చిత్ర బృందం ఆరేళ్లు కష్టపడింది. కరోనా సమయంలో సమస్యలు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. ఎందుకంటే కథపై ఉన్న నమ్మకం అటువంటిది. మా నాన్న ఎప్పుడూ ఒక మాటఅబ్దుల్ రహీమ్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కించిన చిత్రం 'మైదాన్'. అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో అమిత్ శర్మ రూపొందించారు. జీ స్టూడియోస్, బోనీకపూర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. మరోవైపు జాన్వీకపూర్ ఎన్టీఆర్ 'దేవర'లో నటిస్తున్నారు. సముద్రతీరం నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాను కొరటాల శివ తెరకెక్కిస్తున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. దీనితో పాటు రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో రానున్న చిత్రంలో హీరోయిన్‌గా కనిపించనున్నారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ అధికారికంగా తెలిపింది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.



# కన్నప్ప నుంచి ఫస్ట్ లుక్ విడుదల

మంచు విష్ణు ప్రధానపాత్రలో నటిస్తోన్న ఫాంటసీ డ్రామా 'కన్నప్ప' రూపుదిద్దుకొంటోంది. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి చిత్ర బృందం సర్‌ప్రైజ్ ఇచ్చింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 'కన్నప్ప' ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఇందులో మంచు విష్ణు కన్నప్పగా కనిపించి అలరించారు. భారీ బ్జడెట్, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో సీనియర్ నటుడు మోహన్‌బాబు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్–నయనతారలు శివపార్వతులు గా కనిపించనున్నారని టాక్ వినిపిస్తుండగా, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే, మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అత్యధిక భాగాన్ని న్యూజిలాండ్‌లో చిత్రీకరించారు.







# గ్యాంగ్ ఆఫ్ గోదావరి పోస్టర్ విడుదల

టాలీవుడ్ నటుడు విశ్వక్‌సేన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే విశ్వక్ నటించిన గామి చిత్రం ప్రేక్షకుల ముందుకురాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ సినిమాకు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. అంజలి, డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. ఇక మహిళా దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్‌లో అంజలి కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తుంది. ఇక ఈ సినిమాను మొదట మార్చి 8న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వల్ల ఈ సినిమా వాయిదా పడుతూ వస్తుంది. ఇక త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**